బాబా ఎదురుగా ఉన్నారు. కమలపుష్పసమాన పిల్లలకు, మధువననివాసీయులకు, నలువైపుల ఉన్న దేశవిదేశీ పిల్లలకు, మరియు వర్తమాన సమయంలో స్టేజ్‌పై ఉన్న హీరో పాత్రధారి శ్రేష్టాత్మలకు, అందరికీ 'అనుభవీ భవ' అనే వరదానంతో పాటు వరదాత బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఆది మరియు అంతిమ పురుషార్ధం ...... 3-4-83

సదా బేహద్ (అనంతమైన) స్థితిలో స్థితులు చేసే, సదా కర్మాతీతుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బేహద్ బాబా బేహద్ స్థితిలో స్థితులయ్యేటువంటి, బేహద్‌బుద్ధి, బేహద్‌దృష్టి, బేహద్‌వృత్తి, బేహద్ సేవాధారి శ్రేష్టపిల్లలను సాకార స్వరూపంలో సాకార వతనంలో బేహద్‌స్థానంలో కలుసుకునేటందుకు వచ్చారు. జ్ఞానమంతటి సారం మరియు నాలుగు సబ్జెక్ట్స్ యొక్క మూల సారం ఇదే – "బేహద్". బేహద్ మాట యొక్క స్వరూపంలో స్థితులవ్వటమే – ఆది మరియు అంతిమ పురుషార్ధం. మొదట బాబా వారిగా అవ్వటం అంటే మరజీవగా అవ్వటం. దీనికి కూడా ఆధారం – దేహం యొక్క హద్దు నుండి బేహద్ ఆత్మ స్వరూపంలో స్థితులవ్వాలి. మరియు అంతిమంలో ఫరిస్తా స్వరూపంగా అవ్వాలి. దీని అర్ధం కూడా ఇదే – సర్వ బంధనాలకి అతీతంగా ఫరిస్తాగా అవ్వాలి. ఆది మరియు అంతిమ పురుషార్ధం మరియు ప్రాప్తి, లక్ష్యం మరియు లక్షణాలు, స్మృతి మరియు సమర్ధత, ఈ రెండు స్వరూపాలలో ఏమి ఉంది? "బేహద్". ఆది నుండి అంతిమం వరకు ఏయే రకాలైన హద్దులు దాటారు లేక దాటాలి ఈ జాబితా బాగా తెలుసు కదా! ఎప్పుడైతే అన్ని హద్దులను దాటి బేహద్ స్వరూపంలో, బేహద్ ఇల్లు, బేహద్ సేవాధారి అయ్యి అన్ని హద్దులపై విజయం పొంది విజయీరత్నాలుగా అవుతారో అప్పుడే అంతిమ కర్మాతీత స్వరూపం యొక్క అనుభవీ స్వరూపంగా అవుతారు.

హద్దులు అనేకం, బేహద్ అనేది ఒకటే. అనేక రకాలైన హద్దులు అంటే అనేకరకాలైన నాది అనే భావన. బాబా ఒక్కరే నావారు, ఇక మరెవ్వరు లేరు ఈ బేహద్ నాది అనే భావనలో అనేకమైన నాది అనేవి ఇమిడి ఉంటాయి. విస్తారం సార స్వరూపంగా అవుతుంది. విస్తారం కష్టమనిపిస్తుందా లేక సారం కష్టమనిపిస్తుందా? ఆది మరియు అంతిమ పాఠం ఏది? బేహద్. ఈ అంతిమ గమ్యానికి ఎంత వరకు సమీపంగా వచ్చారో పరిశీలన చేసుకోండి. హద్దు యొక్క జాబితా ఎదురుగా పెట్టుకుని ఎంత వరకు దాటారు అనేది పరిశీలన చేసుకోండి. ఈ జాబితాను వర్ణించవలసిన అవసరం లేదు. చాలాసార్లు విన్న జాబితా, పుస్తకాలలో నోట్ చేసుకున్నారు. అందరి దగ్గర చాలా డైరీలు కూడా ఉన్నాయి. అందరికీ తెలుసు, చాలా బాగా వర్ణన కూడా చేస్తున్నారు. తెలివైనవారు కూడా, ఉపన్యాసకులు కూడా! ఇప్పుడేమి మిగిలింది? బాప్‌దాదా కూడా టీచర్స్ మరియు విద్యార్థులందరి ఉపన్యాసాలు వింటున్నారు. బాప్‌దాదా దగ్గర వీడియో లేదా ఏమిటి? మీ ప్రపంచంలో అయితే ఇప్పుడు వచ్చింది. బాప్‌దాదా అయితే మొదటి నుండి వతనం నుండి చూస్తూనే ఉంటారు. వింటూ ఉంటారు. వర్ణన చేసేటువంటి శ్రేష్టరూపం చూసి బాప్‌దాదా శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు ఎందుకంటే బాప్‌దాదా చెప్పిన ఒక వాక్యాన్ని రకరకాల

Created by Universal Document Converter

రూపాలతో వినిపిస్తున్నారు. తండ్రి, తండ్రియే కానీ పిల్లలు బాబా యొక్క శిరోకిరీటాలు అని మహిమ ఉంది కదా! వినిపించడంలో బాబాకి శిరోకిరీటాలు. ఇప్పుడేమి అనుసరించాలి? మూడవస్థితి - (పార్‌కర్త) అన్నింటిని దాటాలి. హద్దు యొక్క గోడలను దాటటంలో కొంతమంది హద్దులలో వ్రేలాడుతున్నారు, కొంతమంది చిక్కుకుపోతున్నారు. కొంతమంది దాటుతూ గమ్యానికి సమీపంగా కనిపిస్తు న్నారు. హద్దుని దాటిన దానికి గుర్తు ఏమి కనిపిస్తుంది? ఏమి అనుభవం అవుతుంది? దాటినదానికి గుర్తు - దాటారు అంటే అతీతంగా అయిపోయారు. అతీతంగా అవ్వటమే హద్దులను దాటిన దానికి గుర్తు. అతీతస్థితి అంటే ఎగిరేకళకు గుర్తు. ఎగిరేపక్షి అయ్యి కల్పవృక్షంలో కర్మ అనే కొమ్మపైకి వస్తారు. ఎగిరేకళ యొక్క బేహద్ సమర్థ స్వరూపంతో కర్మ చేస్తారు మరియు ఎగిరిపోతారు. కర్మ రూపి కొమ్మకు చిక్కుకోరు. కర్మ బంధనలో చిక్కుకోవటం అంటే హద్దు యొక్క పంజరంలో చిక్కుకోవటం. స్వతంత్రం నుండి పరతంత్రంగా అయినట్లు. పంజరంలో ఉన్న పక్షిని ఎగిరేపక్షి అని అనరు కదా! ఇలా కల్పవృక్షం యొక్క రకరకాల కర్మల యొక్క కొమ్మలపై బాబా యొక్క ఎగిరేపక్షులు శ్రేష్టాత్మలు అప్పుడప్పుడు బలహీనతలనే పంజరాలతో కొమ్మల యొక్క బంధనాలలోకి వచ్చేస్తున్నారు. మరలా ఏం చేస్తున్నారు? కథ విన్నారు కదా! దీనినే హద్దుని దాటే శక్తి తక్కువగా ఉంది అని అంటారు. ఈ కల్పవృక్షంలో నాలుగు రకాలైన కొమ్మలు ఉన్నాయి. కానీ అయిదవ కొమ్మ చాలా ఆకర్షించేదిగా ఉంటుంది. బంగారు కొమ్మ, వెండి కొమ్మ, రాగి కొమ్మ, ఇనుప కొమ్మ మరియు సంగమయుగంలో వజ్రాల కొమ్మ. హీరో అవ్వడానికి బదులు వజ్రాల కొమ్మలో వ్రేలాడుతున్నారు. సంగమయుగంలో జరిగే కర్మ సర్వ శ్రేష్టమైనది. ఈ శ్రేష్టకర్మయే వజ్రాల కొమ్మ. సంగయుగంలో ఎటువంటి శ్రేష్టకర్మ అయినా ఆ శ్రేష్టకర్మ యొక్క బంధనలో చిక్కుకోవడాన్నే మీరు బంగారు సంకెళ్ళు అంటారు. శ్రేష్టకర్మలో కూడా హద్దు యొక్క కోరిక అనేది బంగారు సంకెళ్ళు. కొమ్మ వజ్రానిదే, సంకెళ్ళు బంగారానివే కానీ బంధించబడితే బంధనే కదా! బాప్‌దాదా ఎగిరే పక్షులందరికీ స్మృతి ఇప్పిస్తున్నారు - సర్వ బంధనాలు అంటే హద్దులను దాటేవారిగా అవ్వండి.

ఈరోజు విశేషంగా గోపాలుని మాతల యొక్క సంఘటన. ఇంత పెద్ద సంఘటనను చూసి గోపాలుడు కూడా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా కూడా మధురాతి, మధురమైన మాతలకు "వందేమాతరం" చెప్తున్నారు. ఎందుకంటే క్రొత్త సృష్టి యొక్క స్థాపనా కార్యంలో కూడా బ్రహ్మాబాబా కూడా మాతనే గురువుగా భావించి అన్నీ సమర్పణ చేసారు. ఈ ఈశ్వరీయ జ్ఞానం యొక్క విశేషత మరియు నవీనత - శక్తి అవతారాలను ముందు పెట్టడం. మాతల యొక్క సంఖ్యను తయారుచేయడమే నవీనత. అందువలన స్మృతి చిహ్నంలో కూడా గోముఖానికి మహిమ మరియు పూజ చేస్తారు. ఇలా హద్దు యొక్క మాతలు కాదు, బేహద్ మాతలు ఈ సంతోషం ఉంది కదా! జగత్తుకి కళ్యాణం చేసేవారు, జగత్తుకి కళ్యాణకారి అంటే విశ్వకళ్యాణకారులు. కేవలం ఇంటి యొక్క కళ్యాణం చేసేవారు కాదు కదా! ఎప్పుడైనా ఇంటి యొక్క కళ్యాణం గురించి పాడే పాట విన్నారా? విశ్వ కళ్యాణం యొక్క పాటే ఉంది కదా! అది విన్నారు. ఇలా బేహద్ మాతల యొక్క సంఘటన శ్రేష్ట సంఘటన అవుతుంది కదా! మాతలు అనుభవీమూర్తులు కదా! కుమారీలకైతే మోసం నుండి రక్షించుకునే శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది మాతలు అనుభవీలు కనుక హద్దు యొక్క మోసంలోకి రారు కదా! చాలామంది క్రొత్త క్రొత్తవారు ఉన్నారు. క్రొత్త క్రొత్త చిన్న పిల్లలపై


Created by Universal Document Converter

ఎక్కువ స్నేహం ఉంటుంది. బాప్‌దాదా మాతలందరినీ “భలే రండి” అంటూ స్వాగతం చేస్తున్నారు. మంచిది.

ఇలా సదా బేహద్‌స్థితిలో స్థితులై ఉండేవారికి, సదా ఎగిరేపక్షిగా అయ్యి ఎగిరేకళలో ఎగిరేవారికి, సదా అంతిమ ఫరిస్తా స్వరూపాన్ని అనుభవం చేసుకునే వారికి, సదా బాబా సమానంగా కర్మబంధనాల నుండి కర్మాతీతంగా, గమ్యానికి సమీపంగా చేరే శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సర్వ వరదానాలు మీ యొక్క జన్మసిద్ధ అధికారం ...... 5-4-83

సర్వ వరదానాలతో సంపన్నంగా శ్రేష్టభాగ్యం తయారుచేసే అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

బాబా మరియు పిల్లల కలయిక యొక్క మేళా చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ద్వాపరయుగం నుండి జరిగే మేళాలు విశేషరూపంలో ఉంటాయి. కొన్ని నది ఒడ్డున జరుగుతాయి, కొన్ని దేవీ దేవతా మూర్తుల ఎదురుగా జరుగుతాయి. శివరాత్రి ఒకటే బాబా యొక్క స్మృతిచిహ్న రూపంలో చేస్తారు. కానీ వారికి పరిచయం లేదు. ద్వాపరయగం యొక్క మేళాలు భక్తులు మరియు దేవీ దేవతలకు జరుగుతాయి. కానీ ఈ మేళా మహానది మరియు సాగరుని ఒడ్డున తండ్రి మరియు పిల్లలకు జరుగుతుంది. ఇటువంటి మేళా మొత్తం కల్పంలో ఎప్పుడు జరుగదు. మధువనంలో డబల్‌మేళా చూస్తున్నారు. సాగరుడైన బాబా మరియు మహానది అయిన దాదా ఇద్దరి మేళా చూస్తున్నారు వెనువెంట బాప్‌దాదా మరియు పిల్లల మేళా చూస్తున్నారు. మేళా అయితే జరుపుకున్నారు కదా! ఈ మేళా వృద్ధిని పొందుతూనే ఉంటుంది. వృద్ధి పొందాలి అని ఒకవైపు సేవ కూడా చేస్తున్నారు. వృద్ధి కూడా పొందవలసిందే మరియు మేళా కూడా జరుపుకోవలసిందే.

బాప్‌దాదాలు పరస్పరం ఆత్మికసంభాషణ చేసుకుంటున్నారు. బ్రహ్మాబాబా అన్నారు - బ్రాహ్మణుల యొక్క వృద్ధి అయితే అంతిమం వరకు అవుతూనే ఉంటుంది కానీ సాకారసృష్టిలో, సాకారరూపం ద్వారా కలయిక జరుపుకునే విధి, వృద్ధితో పాటు పరివర్తన అవుతుంది. అద్దెకు తీసుకున్న వస్తువుకి మరియు సొంత వస్తువుకి తేడా ఉంటుంది కదా! అద్దెకు తీసుకున్న వస్తువుని చాలా జాగ్రత్తగా సంభాళించి కార్యంలో ఉపయోగించవలసి ఉంటుంది. సొంత వస్తువైతే ఎలా కావాలంటే అలా ఉపయోగించవచ్చు. బాబా అద్దెకు తీసుకున్న సాకార శరీరం అంతిమ జన్మ యొక్క శరీరం. అద్దెకు తీసుకున్న పాత శరీరాన్ని నడిపించే విధి కూడా చూడాలి కదా! అప్పుడు శివబాబా నవ్వుతూ అన్నారు - వృద్ధి అయ్యేకొలది మూడు సంబంధాలతో మూడు విధాలుగా విధి మారుతూ ఉంటుంది. అది ఎలా మారుతుంది?

తండ్రి రూపంతో కలయిక యొక్క విశేష అధికారం - విశేషంగా టోలీ ఇవ్వటం (ప్రసాదం ఇవ్వటం) మరియు శిక్షకుని రూపంలో - మురళి చెప్పటం. సద్గురువు రూపంలో - దృష్టి ద్వారా అద్భుతం చేయటం. అంటే అవ్యక్త కలయిక యొక్క ఆత్మిక స్నేహం యొక్క దృష్టి. ఈ విధి


Created by Universal Document Converter